# శృంగారకవి వెంకటేశము

ఇరువంటి విష్ణురావు, బి. ఎ., బి. ఎల్.

కడపటిసారి చూచి రెండేండ్లు అయినప్పటికి "ఒరేయి గొప్పవాడివి అయి పోయావురా. మఱచి పోయినట్లున్నావు" అని వీపు పగిలే టట్టు చఱచి ఆపుచేసినప్పటికి ఆనమాలు పట్ట లేక పోయాను వెంకటేశాన్ని మొన్న 'లా' కాలేజికి ఎదురుగా తటస్థమయినప్పుడు. కాని అది నా తప్పు గాదని ఆతడే వప్పుకొన్నాడు. వేష భాషలో కట్టుబొట్టులో అంత Metamorphosis అయితే ఆతగాడి తల్లే "ఏరా, అబ్బిగా, ఎవఁడ్రా నువ్వు" అనేది.

సూటుసుకొని యీవెనింగు హేటుతో ట్రిమ్‌గా తయారయ్యాడు క్రిందటి మాటు. ఇప్పుడో, వుంగరాల ముంగురులు. సన్నని ఎఱ్ఱని కల్యాణపు బొట్టు. మోకాలంటే సిల్కు రాల్చి బెంగాలీకట్టు పంచ. మెడ చుట్టూ మడత విప్పని వుత్తరీయము. నోటిలో కారాకిల్లీ. చేతిలో వెండి పొన్ను బెత్తం. పాదాలకి రంగూను స్లిప్పర్లు. ఊహించుకోండి.

"ఇప్పు డేమి చేస్తున్నావు" అని మాట సామెతను అడిగా.

"అడిగావా ప్రశ్న. ఆ పల్లెటూరులో పడి వుండి బొత్తిగా Civilised manners కు దూర మయి పోతున్నావు. Unemployed young men అంతా offence తీసుకొంటారు. జాగ్రత్త; అడిగావు కాబట్టి చెబుతా. Modern Cafe లో Cool Drinks త్రాగుతూ కబుర్లు చెప్పు కొంటాము, రా"

నేను రహస్యముగా జేబు తడవుకొని "బీచి" కి పోదామన్నాను. కొత్తగా చిరపరిచయులు కలుసుకొన్నప్పుడు 'కేఫ్'కు వెళ్లటమే ఫేషన్ అన్నాడు వెంకటేశము.

సావకాశముగా కుర్చీలో జేర్చబడి ఆరగించుతూ ఆరభించాడు వెంకటేశము.



"నానాసూనవితాన వాసనల నానందించు సారంగ'మే వుద్యోగము చేయుచున్నదో— వసంతోదయమున లేజగురాకు కొసల్ మెసవి

కూయుచుండు కోయిల కేమి వుద్యోగమో అదియే అస్మదుద్యోగము."

వినుకడి దూరములో నున్న ఆంధ్రులెల్లరూ తలలు త్రిప్పి చూశారు. ప్రేక్షకుల సంఖ్య యినుమడించినకొలది వెంకటేశమున కుత్సాహ మెక్కువయింది.

ఇదిగో నా Visiting Card అని యిచ్చాడు. "శృంగారకవి పి. వెంకటేశము" అని చక్కని అచ్చులో వుంది.

"నీకు కవిత్వముకూడా వచ్చునా?"

"నడవగలవా అని అడుగుతావు కాబోలు యింక. చదువుకొని కవిత్వము చెప్పే అందఱి కవులవంటివాడను కాను. పుట్టు కవిని నేను."

"అలాగా నీ పద్యాలు ఏమైనా 'భారతి'లో ప్రచురించారా?"

"సరి సరి. అమృతాంజనము అమ్ముకొనే పత్రికలకు నా పద్యాలు ప్రచురణ కివ్వనా?"

"అసలు ఏమైనా వ్రాశావా?"

"Unheard melodies are sweeter still అని వినలే. Poetic feeling express చేయటానికి ప్రయత్నిస్తేనే అందులోని beauty పోతుంది. ఆరసాన్ని వర్ణించటానికి అసలు భాష ఏది. The greatest poet is the one who has written the least."

"అయితే యింతవరకూ ఏమీ వ్రాయలేదన్నమాట."

"అలాగనటానికి వీలులేదు. ఏదైనా వ్రాస్తే original గా వుండాలి. Originality in everything అది నా key-note. పద్యముగాని పాటగాని వ్రాస్తే, క్రొత్త పోకడలతో, క్రొత్త metres తో, ఒక నూత్న పంథా తొక్కినా మన్నమాట. ఉదాహరణకు ఆశువుగా చెబుతా చూడు."

"ఇక్కడ చాలామంది జనమున్నారు, బీచి దగ్గిర స్వేచ్ఛగా వుంటుంది."

"అంత కంగారు పడతా వెందుకు? Johnson కు కాఫీ క్లబ్బులాగ మనకి యీ "కేఫ్". ఈ కాఫీ త్రాగుతూవుంటే కవిత్వము దానంతట అదే ఎలాగ పొంగి పొంగి వస్తుందో చూడు,

'నేను రాస్తానని తెలిసిపోయిందోయి
అందరికీ, జనులందరికీ, ప్రజలందరికీ
తెలిసిపోయిందోయి.
తేట తెల్లముగా, లోకమంతటా
రాస్తానని, నే, పద్యాలు రాస్తానని
తెల్లడై పోయిందోయి.
దిక్కులెల్లా పిక్కటిల్లిందోయి.
ఎడిటర్లు, పబ్లిషర్లు, రీడర్లు
ముట్టడించారోయి.
నన్ను.........

"బిల్లుసార్, బిల్లు" అని అయ్యరు కుర్రాడు పలకరించాడు. ఉలికి పడ్డాడు వెంకటేశము. వెఱ్ఱిగా చూచాడు బిల్లువైపు. నెమ్మదిగా నెట్టాడు నావైపు.

వెంకటేశము చూచునట్లు నేను జేబులో చెయ్యిపెట్టి కదిలించాను. వెంకటేశము తెల్లబోయాడు. నా గుండెల్లో రాయి పడింది.

"జేబులో Purse వేసుకోవటం మర్చిపోయా. నీవు పిలిస్తే నిదగ్గిర వున్నదేమో అనుకొన్నాను" అన్నాను.

ఒక్క క్షణములో వెంకటేశము తెప్పరిల్లాడు. "ఓస్. ఇంతమాత్రానికే కంగారెందుకు. కాఫీ త్రాగు చెప్తా" అన్నాడు.

"బ్రదర్. ఇప్పుడే వస్తా. అదుగో కృష్ణారావు. అడిగి తెస్తా" అని గబగబ వెళ్ళాడు.

నేను కాఫీ త్రాగి యింకా వస్తాడని కూర్చున్నా. అయిదునిముషాలయింది. తరువాత పది లేచి "Cafe" అంతా చూచా. ఎక్కడా లేడు.

ఎవ్వరు దగ్గరలేని సమయము జూచి ప్రొప్రైటరును సమీపించా. తరువాత డబ్బు యిస్తా. అందాకా యీ వుంగరము వుంచుకోమన్నా. సన్నగాదిగ జూచి "జేబులో చెయ్యి పెట్టుకొని కాఫీ త్రాగటం నేర్చుకోండి. నడవండి" అన్నాడు.


చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును శగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గొనోకిల్లర్ (రిజిస్టర్డు)

కృత్రిమములకు జాగ్రత్త "కోడి మార్కు"ను చూచి కొనుడు.

ఈ ఔషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగనియెడలను, యింజక్షనులవలనను, వాక్సినులవలననుగూడ లాభములేక పోయినయెడలను, కడపటిప్రయత్నముగా మా గొనోకిల్లరునుగూడ పుచ్చుకొని చూడుడు. పెక్కుయేండ్లనుండియున్నను లేక క్రొత్తగా కలిగినను ఏరకము శగ సంకటమైనను మరెట్టి మూత్రవ్యాధులైనను స్త్రీలకైనను పురుషులకైనను గొనోకిల్లరు తప్పక కుదుర్చును. మూత్రము ఝూరిగా వెడలును. మూత్రముపోవుచున్నపుడు కలుగు మంట తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. శగవ్యాధి (గొనోకోకసు) వలన మూత్రము బొట్టుగా పడుట, మేహరోగమువలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు, మూత్రద్వారముయొక్క వాపు, మూత్రద్వారముయొక్క చుట్టు వుండు పోశయొక్క వాపు, మూత్రాశయముయొక్క వాపు లేక మూత్రతిత్తియొక్క వాపు, నరముల జబ్బు మున్నగువ్యాధులన్నియును స్త్రీలకును పురుషులకునుగూడ గొనోకిల్లరువలన కుదురును. వీర్యము (సెమను) పోవుట, మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును. ఖరీదు 50 మాత్రలు గల సీసా రు. 3-0 0. కృత్రిమములు చూచి భ్రమజెందవలదు. మా పుంజుమార్కు గమనింపుడు. వీ. పి. చార్జి ప్రత్యేకము. అడ్రసు:—డాక్టరు డి. యన్. జస్సాని, గిర్గాను వెనుకరోడ్డు, బొంబాయి, 4.

Dr. D. N. JASANI, Girgaon Back Road, Bombay, 4.

Madras Agents :—DADHA & Co., 52, Nainiappa Naick St., P. T., Madras.